అభినవసరస్వతి

యమనొక మాసపత్త్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రి

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 14	1922 సం॥ శెప్టెంబరు.	సంచిక

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు	రు 25	0	0	సహాయులకు	రు 5	0	
పోషకులకు	రు 10	0	0,	చందాదారులకు	3	0	

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, G

and published at Guntur, by the Edi

Janapati Pattabhirama S

ధాన పోషకులు.

…గిరిస్వాముల వారు.

…సంస్థానాధీశ్వర సీతారామ భూపాల

…ద్దరు వారు, గద్వాల సంస్థానము.

బి… పోషకులు

…, వెల్లుట్ల …పు సంస్థానము మేనేజరు, నెల్లుట్ల.

…రామకటరత్నంగారు, వకీలు, గుంటూరు.

…లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.

…ంగరాజుగారు విస్సన్నపేట గుండేపల్లి యెస్టేటు జమీందారు.

…మూడి కుప్పస్వామి నాయుడుగారు, కారంచేడు.

…గడి లక్ష్మణరావుగారు, కరణం, జంకపల్లి.

…యవరపు గవర్రాజుగారు, మూలపేట.

…దూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు. మానెకోయూరు.

…కూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉర్లాం.

…ల్ సింగుగారు, మర్చెంటు, నాగవరం.

సహాయులు.

…ట్వారి నారాయణరావుగారు, …రసాగరము.

…ద్దిభట్ల వీరయ్యగారు. ప్లీడరు, బెజవాడ.

…కోట రాజారావుగారు, ~~[illegible]~~

…ంమూరు నారాయణరావుగారు మర్చెంటు, ఏలూరు.

~~[illegible] రెడ్డిగారు, [illegible]~~

…ట్ల నరసింహారావుగారు, జొనగా…

…కట్ల నరసింహావధాని గారు. దేవామృతరసం ప్రొప్రయిటరు …

…టి వేణుగోపాలరావుగారు, పోలీసు సబుయిన్స్పెక్టరు, గుంటూరు.

…వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.

…ప్రోలు రామకదీక్షితులుగారు, పోలీసుసబ్ యిన్స్పెక్టరు, కార్వేటినగరము

…ముకన్ని శోభనాద్రిరావుగారు, అడ్డూరు సివారు.

…లసుట్టి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.

…కుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

…శివశంకరరావు దేశముఖుగారు, నల్లబల్లి.

…ట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.

…శ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

…రాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.

…వెంకటరెడ్డి దేశముఖుగారు కుందవరము.

…ంగాడ నరసింహారావుగారు, కరణం, మాజటంపాడు.

…నారాయణరావు గారు, దాతారుపల్లె.

అభినవసరస్వతి

సంపుటము ౧౪ | ౧౯౦౯ [illegible] సౌమ్య సం॥ భాద్రపదమాసము | సంచిక ౬.

అంటరానివాళ్ళు

(గతసంచికానుబంధము).

ఇఁక బుద్ధిమంతుఁడగు గాంధిమహాత్ముని మొఱ యాలకించుదము.

" పంచములు, అంటరానివారు చెప్పరానివారు, నీచులనంబడువారు, అని పేరులఁ బడి నిరాదరింపఁబడుచున్న వారి నిట్టుల బాధపెట్టుట హిందూమతధర్మములలో నొక్కటి యని ధృవపఱుటయే ప్రాప్తించెనేని నేను హిందూమతమునకు బ్రబలవిరోధినని బహిరంగముగఁ జాటుకొనుటకుఁగూడ సంసిద్ధుఁడనై యున్నాను. కాని నే నింతవఱకు హిందూమత మింతకఠినధర్మముల కాకరమైనదని యెట్టి కారణములు గలుగలేదు."

శ్లో॥ తిష్ఠన్ స్వపన్ హసన్ జల్పన్ శ్రుణ్వన్నంత్యజభాషణం । అస్పృశ్యా
న్ సంపశ్యన్ స్మరన్ వాపి దుష్యత్యపి శేత ॥ కాకశ్వఖరవిట్కూడదాతురీయాదనకశ్వలాః హరి
త్యాంత్యపతితాన్ పశ్యం స్త్రుతో నోపస్పృశేన్నరః

(నిల్చుండుచును వంగుచును నవ్వుచును మాటలాడుచును అంత్యజభాషణములను వినుచును నితరుని స్పృశించుచును దిక్కులు చూచుచును నొకప్పుడే విప్రుఁడు చండాలునిచూడఁ దగదు. కాకిని గుక్కను గాడిదను బందిని గోధికను రజస్వలను స్త్రీత్వమును అంత్యజుని బతితుని జూచుచు నాచమనము చేయఁగూడదు.) ఇట్టి యాపస్తంబాది స్మృతికర్తృవాక్యములయందు సహితము చండాలస్పృశ్యము తుదకుఁ జండాలభాషితశ్రవణముగూడఁ బనికిరాదనుచు గాడిదసూకరాదులతోఁ బోల్చి భరద్వాజాది పూర్వఋషు లిట్లు మొఱపెట్టుచుండఁ బాపములనికాని యంటరానివారని కాని పిలువనేపాడదని యీ నవీనఋషి మొఱపెట్టు చున్నాఁడు. ఏమొఱకని మనము మొఱపెట్టవలె? ఈ శబ్దములచే వీరిని వాడుటకే యిష్టములేదఁట. ఇఁక నేమిచేయుదము! వారి కేమంశ్నిడి వ్యవహరింతము? పంచములం కాదు బ్రాహ్మణులనవలయునేమో. ఇది మతింత విపరీతవిషయము. వారి నీచ శబ్దములచే వాడుటయే, నిరాదరించుటయు బాధపెట్టుటయునో, యింతకన్న హెచ్చుతరమైన నిరాదరణమును బెట్టు బాధలును గలవో? మనకున్న ధర్మశాస్త్రములు వారి కర్మములు కానోపు. అది యెవడ్వారుకలదవిజ్ఞే వీరినిట్లు పిలుచుట హిందూమతధర్మములలో నొక్కటియని ధృవపఱుట ప్రాప్తించెనేని యాయన హిందూమతమునకుఁ బ్రబలవిరోధినని బహిరంగ

ముగాఁ జాటుకొనుటకుఁగూడ సంసిద్ధుఁడఁట. తాను విరోధినని చాటుకొన్నమాత్రమున నే హిందూమతమునకు బలముతగ్గిపోదు. ఎట్లును దాను హిందూమతస్థుఁడు కాఁడు. బౌద్ధ [జైన] మతస్థుఁడు. అది మే మెఱుంగుదుము. ఈయన జైనశైక్ష్యుఁడు బౌద్ధమతస్థుఁడని మహాత్ములైన పెక్కురు చరిత్రకారులు వ్రాయుచున్నారు. ఈయనయాచరించెడి యహింసావ్రతము తన్మతమునకు సంబంధించినదే. అది కూడదని మాయభిప్రాయముకాదు. సర్వోత్తమమే.

స్కాందమహాపురాణాంతర్గతె నాగరఖండము. ద్వితీయాశ్వాసము.

ఆ॥ హింసకములు గాని యెల్లభూతములను నెవఁడు కరుణమాలి హింసపెట్టు
వాఁడు భూతసంప్లవంబగుపర్యంత మధికమైననరక మనుభవించు, ౧౪౬

క॥ ఎవ్వఁడు చరాచరములకుం దవిలి సదా యభయమొసఁగుఁ దప్పకవాఁడీ
యవని నిరంతము గూడను నవు విపులసుఖాధికుం డనాక్షేపముగన్, ౧౪౭

ఆ॥ శివసమానమైన శ్రీమహాదైవంబు గంగనను కరించు ఘనవదియును
వయుమేదుల్యమైన ధర్మంబు హింసకుం దులితమైనపాప మిలనుఁగలదె, ౧౪౮

క॥ అక్కటా! ప్రాణాత్మకులము యక్కటికములేక మాంస మనవరతంబున్
మిక్కిలి ప్రాపులదా స్థితి మిక్కిలి శోచ్యతమమగును మేదినిలోనన్, ౧౫౪

ఆ॥ ఎవఁడు ప్రియముఁదలఁచి యిలనంపజంతుల యాయువులను మెసవు నెసక మెసఁగ
వాఁడు ఘోరనరకవాసియై యా జంతుపటలిచేత నములఁబడుచునుండు, ౧౫౫

క॥ సిద్ధమను జంతువు తృణమున, నొకఁడు కాష్ఠమున, మఱియు నొదవను శిలలో,
నదొకొయొక జంతువు హతమగుపిదప యది యొదవుఁగాన విడఁదగు దానిన్,

సీ॥ అనుమతి గుత్తుకగోయునటువంటివాఁడును నద్దాని కనుకూలుఁడైనవాఁడు
ఖండఖండంబుల గావించువాఁడును వంగడింగూర్చుండి యమ్మువాఁడు
క్రయధనంబునొసంగి కైకొనువాఁడును వలయువిధంబుగా వండువాఁడు
వలసినవాఁడికి వడ్డించువాఁడును దివిలెస్స “తృప్తోస్మి” యనెడువాఁడు
తలఁప నెనమండ్రుగూడ ఘాతకులు, మఱియు వర్తమునొసంగి భక్షించి హతమొనర్చ
క్రయక ఖాదక ఘాతకత్రియ మొసఁగువధము త్రివిధంబయెయవ్విధము తనరు, ౧౬౨

ఆ॥ కర్మమునను మదిని గాయంబుచేతను నెవఁడు హింసనేయఁడించుకేని
వాఁడు మృతిజరావివర్జితంబైన యత్యున్నతంపుఁబదవి నొందఁగలఁడు, ౧౬౩

క॥ ఒక్కఁడు వర్షశతంబులు మిక్కిలి తపమాచరించు మేదినిలో నిం
కొక్కఁడు తహింసకుఁడగువాఁడు, నెక్కుడు తిరియపురం దహింసకుఁడే యౌ, ౧౬౫

కం॥ ఎడఁద దయామగు నెడఁ బడయంగాఁ గానియట్టి బలుశోకతరుణ్
బహుయంగఁగలఁడు మానవుఁ, డడుగం బనిలేద యేరదర్థము నింకన్, ౧౬౬

ఇత్యాదివాక్యములచే హిందూమతధర్మములన్నియు నహింసను బోధించుచు న్నవి. కాని యాజ్ఞికహింస హింసకాదని హిందూమతధర్మము. చూడుఁడు,

భారతము. అనుశాసనికపర్వము, చతుర్థాశ్వాసము.

కం॥ పితృకార్యయజ్ఞముఖముల శ్రుతిచోదితహింస గీడుసార నేరదు, వి
శ్రుతగుణ మాంసము చవిగోరి తినం బ్రాణి దెగటార్చుక్రియ పాపమగున్. ౩౬౧

కనుకఁ గొన్ని ధర్మము లుత్తమములైయున్నను బౌద్ధమతము వేదబాహ్యము. అందువలననే భట్టపాదాదులు పూర్వమున దాని ఖండించియుండిరి. బౌద్ధమతస్థుఁడయ్యు హిందూమతస్థుఁడనని సత్యవంతుఁడైనమహాత్ముఁ డేల చెప్పుకొనుచున్నాఁడని శంకింపవలదు. ఆయన సత్యవంతుఁడు కాఁడన్న వాని నాలుక వేయిచీలికలయ్యెడు. కాని తలంపులలోనున్న భేదముచే నయథార్థమే యథార్థముగాఁ దోఁపవచ్చును. శ్రుతిస్మృతిచోదితములన్నియు ధర్మములు కావనియుఁ గతివములనియుఁ దోఁచినట్లే యాతఁడు హిందూదేశములో నుండిన వారు, అనగాఁ గ్రైస్తవేతరు లందఱును హిందూమతస్థులేయని యభిప్రాయము. అందువలననే మ్లేచ్ఛులఁగూడ భారతీయులఁ జేసిరి. మ్లేచ్ఛులు భారతీయులలోఁ గలసినను దమమతధర్మములవదలిపెట్టనట్లే హైందవుఁడనుకొనుచును మహాత్ముఁడు బౌద్ధధర్మానుష్ఠానమునకు విముఖుఁడగుటలేదు. అంతియేకాని యాయన సత్యశీలమునకుఁగాని భూతదయాగుణమునకుఁగాని యించుకంతయేని లోపముగలదని యెట్టిదురాత్ముఁడును జెప్పఁజాలఁడు. కావున హిందూమతధర్మముల నాయన వదుగవలసిన పనియులేదు. ఆయనయీమతములకు విరోధినని చాటుకొన్న మాత్రమున నెచ్చులోపమును లేదు.

దేశనాయకులును మతగురువులును గాక లేదెందువాలందుగారను నొకతెల్లదొరగారివాక్యమును మనకొక స్మృతివాక్యము కావలసివచ్చినది. ఆయన "హిందూదేశము మొత్తము మీఁద నెలకు, బదివేలమంది క్రైస్తవులగుచున్నా"రని వ్రాసియున్నాఁడు. ఇంతెంత దేశనాయకులబుద్ధులే యిట్లు పెడత్రోవలం బట్టుచుండ సామాన్యుల మనంబులు చాంచల్యమునొందుట కేమియాశ్చర్యము. కనుకఁ బదివేలమందియును నయ్యెదరు. ఇరువదివేలమందియును నయ్యెదరు. ఆస్తిక మహాజనులారా! శ్లో॥ మన్వత్రివిష్ణుహారీత యాజ్ఞవల్క్యోశనాంగిరాః। యమాపస్తంబసంవర్తాః కాత్యాయనబృహస్పతీ। పరాశరవ్యాసశంఖలిఖితా దక్షగౌతమౌ। శాతాతపో వసిష్ఠశ్చ ధర్మశాస్త్రప్రయోజకాః॥ ప్రచేతా నారదో, యోగీ బోధాయనపితామహౌ। సుమంతుః కాశ్యపో బభ్రుః పైఠీనో వ్యాఘ్ర ఏవచ,

అవును, ఈమాటల కేమియుత్తరము చెప్పఁగలము? ఎంతయూహించినను వీనికి జవాబు తోఁపకుండ నేయున్నయది. సిగ్గుపడ కేమిచేయవలయును? సిగ్గువిడచి యనావృతవస్త్రులై తిరుగు స్త్రీ పురుషులకెంతకు సిగ్గుగలవారుపోయి చేయునది యేమి యున్నది? సిగ్గుపడి యావలకు వెడలిపోవలసినదేకదా? ఈవిషయమునఁ గూడ నట్లే సిగ్గుపడి మధ్యపాయుల మాటలకుంబలె మౌనముద్ర వహించుటయే మనకర్తవ్యము విను గులించెడ యంత్యజాత్యుద్ధరణ సంఘము వారి యీ యంత్యోపదేశమును గూడ నాలకింపుఁడు.

“వాల్మీకివంశజుల నిట్టిదుస్థితిలోనుంచుట న్యాయమా? కుక్కలకన్న పిల్లులకన్న వీరిని నీచముగాఁజూచుట ధర్మమా? మీహృదయము లెక్కడ? తోడిమానవుల నిటు నిరసించెదరా? వీరిదుస్థితికి విలపింపనివారి నేమనవలెను. వీరికి చేయూతనియ్యకుండుట మహాపాతకముకాదా? నరహత్యలకన్న శిశుహత్యలకన్న స్త్రీహత్యలకన్న ఘోరపాప మిదియని గుర్తింపుఁడు. ఆఫ్రికా అమెరికాలలో తెల్లవారు మిమ్ము పెట్టుబాధలకు పెద్ద గగ్గోలు చేయుచున్నారే మనదేశములోపుట్టి మనకు అన్నిపంటలు పండించి మనల రక్షించి పోషించు యీదీనుల నిట్లు నిరసించుట ప్రకృతివిరుద్ధము కాదా? వీరిని బానిసలుగా జూచునంతకాలము మీరెల్లరు బానిసలైయుందురని త్రికరణశుద్ధిగా నమ్ముఁడు.”

నావ్యాసపు సారాంశము నిమ్నజాత్యుద్ధరణ సంఘము వారి నీరసోక్తుల నందలి కింగరబలమటయే కాని పరిశీలించుట కాదు. తగినయంశ మేమియున్నదని పరిశీలింతును. నిమ్నజాతులవారందరును వాల్మీకి వంశజులని వారు వాకొనుచున్నారు. నిమ్నజాతులవారి నుద్ధరింపఁ బూనినవారు కనుకఁ దెలిసియుఁ దెలియక నిమ్నజాతులవారు పాడెడి పాటలనే వీరు పాడుచుండిరి. వాల్మీకిశబ్దార్థమే యాతఁడు వల్మీకసంభవుఁడు (పుట్టలోఁ బుట్టినవాఁడు) అని చెప్పుచుండఁగా నిమ్నజాతివాఁడని యేల గ్రహింపవలెనో తెలియఁగ బడదు.

మీఁదఁ బుట్ట పెరుఁగుటగూడఁ దెలిసికొనలేని తనమనస్సును బరమేశ్వరునందు లీనముచేసి నిశ్చలుఁడై తపమాచరించిన మహానుభావుని భిన్నజాతి స్త్రీపురుషుల సాంగత్యమువలనఁగలిగిన నిమ్నజాతులకు మూలపురుషునిగా వ్రాసికొను వీరి తెలివితేటలు వర్ణనాతీతములు. పంటలన్నియుం బండించి ప్రజలఁ బరిపాలించునది పంచములేనఁట కాని భాగ్యవంతులుమాత్రము పరిపాల్యులవశమై యున్నదఁట. పరిపాలకులు దీనులైయున్న వారఁట. వీరి నిరసించుట ప్రకృతివిరుద్ధమఁట. దీని కేమియర్థము? ఎట్లు విమర్శింపవలయును? వీరిని బానిసలఁగాఁ జూచునంతకాలము మనము బానిసలుగా నుండుట తప్పదఁట. కనుక నింతటినుండి పంచమాదులఁ బరదేవతలఁగా భావించి పరిపూజించుటయే

మనకర్తవ్యము. అట్లుచేయనిచో మనము మరణపర్యంతము బానిసలమయియే యుందుము. పంచములు పనిపాటలు చేసినఁగాని ప్రజలకుఁ బంటలుపండమియు నిశ్చయమే. భక్షిత పదార్థములు బాగుగా జీర్ణించి పాయూపస్థలనుండి బహిర్గతములుగానిచోఁ బ్రాణములు దక్కమియు నిశ్చయమే. పంటలుపండించి పరిపాలించువారు పంచమాదులును బాయూపస్థలనుండి బహిర్గతములై ప్రజలప్రాణములు దక్కించునవి మూత్రపురీషములును నీతదుభయసాహాయ్యమును లేకున్న నీ ప్రపంచమంతయు నిర్జీవమగు నన్నదే తుదకు మనము తెలిసికొనవలసిన పరమరహస్యము కాన నిప్పటినుండి మనము పంచమాదుల బానిసలఁగాను జూడఁగూడదు. అమేధ్యమూత్రముల నపవిత్రములుగాను జూడఁగూడదు. అంటరానితన మనుగంటింపవలెనను నభిప్రాయము మార్చుకొనవంతవఱకు నాంగ్లేయు లేలెడి హైందవరాజ్య మస్మదధీనము కాదని పూర్వాచారపరాయణులమగు మన మనుకొనుచుంటిమి కాని నవనాగరికులగు నిమ్న జాత్యుద్ధరణసంఘమువారనుకొనుటలేదు. ఆదినుండియు నాంగ్లభాషవలననే యభివృద్ధికివచ్చియు నత్యంత పుణ్యభూమియగు నార్యావర్తమునఁగూడ నయ్యాంగ్లాచారముల నెలకొల్ప నెంచియు నంత్యమున కాంగ్లేయులనే యధఃకరింపఁజూచు నవనాగరికుల బుద్ధులకన్న మనబుద్ధులు మేధావిశిష్టములు కావు.

మనము, శ్లో॥ అంగానివేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః। పురాణం ధర్మశాస్త్రంచ విద్యాహ్యేతా శ్చతుర్దశ॥ అనుప్రాఁతనుడినే యాధారముచేసికొని చిలుకపలుకులవలెఁ దద్విద్యలనే యనువదించుచుంటిమిగాని క్రొత్తత్రోవ ద్రొక్కుటలేదు. కనుకనే మనము పూర్వాచారపరాయణులమైతిమి. వారునవనాగరికులు. కావున వారివాక్యములే పరిగ్రాహ్యములు. తదభిప్రాయానుసారముగా మనపనిపాటలన్నియు నెఱవేర్చి పంటలుపండించి పరిపాలించెడి నిమ్నజాతుల నెత్తినిబెట్టికొనకయుండఁదప్పదు. తదనుగుణముగాఁ బాయూపస్థలనుండి బహిర్గతములై ప్రాణములఁదక్కించెడు శకృన్మూత్రముల సన్మానింపకయుండఁ దప్పదు. నిమ్నజాత్యుద్ధరణ సంఘమువారు ప్రచురించి పంచిపెట్టెడు కరపత్రము పరిశీలించుట కింతకన్న నెక్కువ యూహా ప్రసరింపనందుల కెంతయు విచారమయ్యెడిని. ప్రమాణనబద్ధములైన భాషితములఁ బ్రమాణాంతర ప్రదర్శనముచేఁ బరిశీలించుటకుఁ బథములున్నవి కాని కామకారవాక్యముల కేమిదొరకఁగలవు? శ్లో॥ వేదాఃప్రమాణం స్మృతయః ప్రమాణం ధర్మార్థయుక్తంవచనం ప్రమాణం। యస్య ప్రమాణం నభవేత్ప్రమాణం కస్తస్యకుర్యా ద్వచనంప్రమాణం॥ వేదములు ప్రమాణములు. స్మృతులు ప్రమాణములు. ధర్మార్థయుక్తమైన తద్వచనము క్తి ప్రమాణము - ఎవనికిఁ బ్రమాణము ప్రమాణముకాదో వానివాక్యమెవఁడు ప్రమాణముగా భావించును?

శ్లో॥ అన్యచ్చార్వాకవాక్యాని బౌద్ధాదిపఠితానిచ। విప్రలంభకవాక్యాని తానిసర్వాణి వర్జయేత్॥ అను చతుర్వింశమతోక్తి ననుసరించి చార్వాకబౌద్ధాదివాక్యముల వర్జించుటయే ప్రకృతకర్తవ్యము. శ్లో॥ శంకాపిహితచారిత్రో యస్స్వాభిప్రాయమాశ్రితః। శాస్త్రాతిగ స్స్మృతో మూర్ఖో ధర్మతంత్రోపరోధనాత్॥ అను బోధాయనోక్తిప్రకారము శాస్త్రాతిగులై స్వాభిప్రాయముల నాశ్రయించి యుండెడివారిని మూర్ఖగణములోఁ జేర్చుకొని యూరకుండవలయును. గీతలలోని రహస్యముల నెఱిఁగి గ్రంథములే వ్రాసినవారును గారాగారమునకుఁ బోవునపుడు గూడఁ గరకంజముల భగవద్గీతల వీడనివారును నపరితనశ్లోకోక్త ప్రకారులగుట యపరిమిత సంతాపకరము.

శ్లో॥ యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః। నససిద్ధిమవాప్నోతి నసుఖం నపరాంగతిం। తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే కార్యాకార్యవ్యవస్థితౌ॥ అను నీవాక్యము గీతలలోనిదే. శాస్త్ర విధిం ద్యజించి స్వేచ్ఛమైవర్తించెడివాఁడు సిద్ధినిగాని సుఖమునుగాని సద్గతినిగాని బొందఁడు కావున కార్యాకార్యవ్యవస్థితియందు శాస్త్రము ప్రమాణమని దీనియర్థము. ఈగీతోక్తిని బాగుగాఁ బరిశీలించినఁ బరిత్యక్తశాస్త్రప్రమాణులును గామకారులును నై యున్నంతవఱకుఁ గార్యసిద్ధికడుదూరమనిఁ తోపకమానదు. విష్ణజాత్యుద్ధరణసంఘమువారి కరపత్రమునుగాంచుపైఁ గలిగినయభిప్రాయమును మార్చుకొనలేక దానికనుగుణమైనధోరణితోనే ఇవాబిచ్చినందులకుఁ బ్రాజ్ఞులు మన్నింతురుగాక. ఈ యంశము కడు లోతైనదియగుట నొక్కముక్క వ్రాసినను దూరదృష్టితో నుండవలయు. అట్లుగాక యనేకు లస్పృశ్యతానిర్మూలనమున కాతురపడుచు నపభ్రంశముల వ్రాయఁగడంగిరి. ప్రసిద్ధదేవాలయములలోపలకుఁ బంచములు ప్రవేశించినట్లుకూడఁ బ్రచురింపఁదొడంగిరి. ఇది మహాత్మునిమతమని యంతయు నాయననెత్తికిఁజుట్ట మొదలిడిరి. ఆయనతత్త్వము వేఱు. అది యతిగహనము. అందఱికిని దుర్భేద్యము. అయ్యది రాఁబోవు నెలసంచికయందు వివరింతుము. ఇంకను నీవిషయమై వ్రాయఁబడెడి యితరులవ్యాసముల విమర్శించి యవ్వారిధోరణి ననుసరించియే యందులకుఁ బ్రత్యుత్తరమిచ్చిననుజికరకు మా నిశ్చితాభిప్రాయమును స్పష్టగింతుము. నీతియు నియమము లేని యంత్యజాత్యుద్ధరణసాంఘికనామధారులవాగ్వివరంబులనుండి వెడలు నిష్ఠురోక్తుల వినుటకంటె వేఱువృజిన ముండమి నెఱింగియు మిమ్ము దానికి గుఱిచేసినందులకు నన్ను మన్నింపుఁడు. రక్షించుటయేమిటో పోషించుటయేమిటో యిత్యాదులే యెఱుంగని పండితంమన్యులభాషితములఁ బరిశీలింపఁబూనిన పాపాత్ముఁడు పశ్చాత్తాపపరిశుద్ధుఁడగు చున్నవాఁడు.

ఆధునిక గ్రంథకర్తలకు విమర్శకులకు నొక మనవి.

(ఆకుండి వ్యాసనారాయణగారు.)

ఆహాహా?! ఎంతదారుణకృత్యము! ఏమియీకలియుగ మాహాత్మ్యము, ఈకాలంబున నొక్కొక్క యింట ముగ్గురు కవులుండుటచేతఁ గాబోలు. ఇట్టివింతలు బయలుదేరుచున్నవి. ఏమందురేని, ఈకాలమున ననేకు లనేకవిధములుగాఁ దమయిచ్చవచ్చినట్లు వ్యాకరణనియమమును విడిచి పూర్వకవులు ప్రయోగించిన గ్రామ్యపదములె యీకాలమున మహాకవి ప్రయోగమునిసాధించి యొప్పుకొని వాడుచున్నారో యట్లైనను ప్రయోగించు గ్రామ్యపదములను మనయంతరము బయలుదేరువారొప్పుకొందురనియు, గ్రామ్యపదములు హాస్యసంభాషణలు లేనిదే గ్రంథమే బాగుండదనియు అలంకారము లవసరము లేదనియు బంధకవనము వలన బ్రపంచమున కుపకారముండదనియు, మీఁదుమిక్కిలి యట్టిపద్యముల కర్థము కాక చదువరులు గ్రంథకర్తలను దిట్టెదరనియుఁ బద్యములకు యతిప్రాసాదినియమములున్నచోఁ గవీశ్వరుని భావప్రకటనమునకు సరిపడదనియు యతిప్రాసలున్నను లేకున్నను, భావప్రకటనమ్ము [illegible] ఊడినను రసపోషణము మాయమైనను ఏవో రెండుమూఁడుమాటలక్కలం, వచ్చినవే మరల వచ్చునట్లును, వచ్చినట్టి, చెప్పినట్టి, కఱచినట్టి, తిట్టినట్టి, కొట్టినట్టి, పెట్టినట్టి, యనునంత్య నియమములతోడను, వచ్చు, పుచ్చు, నచ్చు, విచ్చు, కుచ్చు, మొదలగు ప్రాసాక్షరములతోడనుఁ బద్యములఁ బ్రారంభించిపూర్తిచేసినచాలునను నభిప్రాయముగలపండితవర్యులచేతను, భాగవతములో ఎవఁడుమిన్నుముట్టునట్టు గంతులును బ్రహ్మాండము బ్రద్దలగునట్లు కేకలును వేయునో వాఁడే తెలివికలవాఁడు, వానివల్ల

నేయాభాగవతమునకు పేరు వచ్చునని తలంచు పురుష శ్రేష్ఠులవలెనే పైని చెప్పిన కవనమును శ్లాఘించుపురుషచంద్రులచేతను విరాజిల్లుచున్న యీకలియుగమున ననేకగ్రంథకర్తలును, వారినిమించిన విమర్శకులును, వేనవేలుగ్రంథములను జేయుచు వానివిమర్శించుచున్నారు. పూర్వకాలమందున్ననో పండితులు గ్రంథముల జేయుదలచికేని ఆగ్రంథశైలి యేకాలమున నెట్లుండిన ప్రజలామోదించెదరో యేశైలినుండిన క్షాలచక్రముఘాటి కాగగలదో యట్లువిచారించి గ్రంథములను నిర్దుష్టముగ వ్రాసియున్నారు: కానసే భారత, భాగవత, రామాయణ, పాండురంగ, పారిజాతాపహరణాది మహాగ్రంథము లిప్పటికిని దలలెత్తుకొని సర్వజనసంస్తవనీయములై ప్రకాశించుచున్నవి; ఆగ్రంథకర్త లిప్పటికిని జీవించియున్నారా? లేరు. కాదు, కాదు, మృతజీవులైయున్నారు. వారు మృతజీవులగుటకును గీర్తిశరీరముచే ప్రపంచసంచారము చేయుటకును వారి యాయుద్గ్రంథములే కారణములు.

ఇకనాగ్రంథములను విమర్శచేయువారు పరులను, (అనగా గ్రంథకర్తలను) నిందించుచు వారిమాటలనుచ్చరించనివారై విననివారై తాము నిందించనివారై గ్రంథమందున్న సుగుణములనే ముఖ్యముగా నాలోచించి యాసుగుణములనే వెల్లడించుచు వారిపద్యములలో గనుబరచిన యలంకారములు రసములు భావభేదములు కల్పనాచాతురి మొదలగు నిరుపమాన సుగుణమంజరినే ప్రజలకు గనబడునట్లు సులభముగ తెలియునట్లు ప్రకటించిరి. యొక్కడేని యొక్కపొరబాటు కనబడెనేని యదిప్రమాదమనియు నంతమాత్రమున "ఏకోహి దోషోగుణసన్నిపాతే। నిమజ్జతీందోః కిరణేష్వివాంకః." అనున్యాయమున (అనగాషోడశకళాపరిపూర్ణుడగు చంద్రునికొక్కకళంక మెటుల కాంతిలోపమును చేయదో యటులనే) యీగ్రంథమందున్న సుగుణరాశిచే నీతప్పుయొక్కటియు నంతరించునుగాని గ్రంథమువకుగాని కవిశ్వరునకుగాని కీర్తిలోపమును జేయు

దనియు, వారలతప్పులుబట్టుటకు భయపడినవారివలె వినయవిధేయతలతో విస్తారముగా గ్రంథాతిశయమునే ప్రకటించి యెంతయు సాధుమార్గము ననుసరించి ఈగలుపరిశుభ్రమైన దేహమును విడచి యెక్కడపుండురసిచే నరోచకముగా నుండునో యక్కడనే వాలునట్లు కేవలము తప్పులనే చూడక యొప్పులను ప్రకటనజేయుచు నెంతయు కీర్తిబొందిరి. వారుచేసిన విమర్శయే యిప్పుడువ్యాఖ్యయను పేరప్రకాశించుచుండెను.

ఇప్పుడన్ననో యెవరేని యొక కవీశ్వరుడు గ్రంథముచేసెనేని వెంటనే విమర్శకులు బయలుదేరుదురు. ఈవిమర్శకులు పూర్వపువిమర్శకులవలె గాక కవులయందలి యసూయచే బయలుదేరి కవీశ్వరుని దిట్టుటసరికదా? వెనుకటివరగ్రంథములను రాబోవు వరగ్రంథములనుగూడ దిట్టుచు తమక్రోధమును వెలిగ్రక్కుచున్నారు.

వీరివిమర్శన మెట్లుండునో చూడుడు. వీరు దరిద్రులు. వీరితాత మాబావ సహాయము లేనిదే జీవనము చేయలేకుండనుండువాడు, వీరి కొక్కటితక్కవగాని గ్రామసింహమంతవారు. వీరుఅఖండచండము డ మార్జాలశక్తికలవారుఅనియీవిధముగా కేవల కవినిందాపరాయణులై విమర్శనాభాగమంతయు నిందతోనే సరిపెట్టిన చదువరులు తమ్ముదూషించెదరే మోయను భయముచేతవలె మధ్యమధ్య యీగ్రంథముయొక్క అట్టమాత్రము బాగుగనున్నది. గాని అక్షరములకుతగిన కాగితములు కావనియు ఇక్కడనిశబ్దము ఘుణాక్షరన్యాయముగాపడినను శోభావహమేయనియునిక్కడనీయలంకారముకాకి తాళీయన్యాయముగావచ్చినదనియునసంతుష్టిగా శ్లాఘించుచుపండితులగు గ్రంథకర్తలరుసంతోషపెట్టెదరు; గానియీవిమర్శకు చదువరులే కారణమని చెప్పెదను. ఏమందురేని పూర్వపుకవులుగాని పండితులుగాని చదువరులుగాని గ్రంథములను విమర్శచేయునప్పుడుగాని చదువునప్పుడుగాని వినునప్పుడుకాని వానిగుణములనేగ్రహించిదోషములను వదలుట సరికదా పైగా నెవరేని

యొకరిపైదూషణపత్రములను వ్రాసినచో వానిని చదువుటకు పాపభీతు లొందెదరు. సరికదా? చూచుటకుగాని వినుటకుగాని వెఱచెదరు అట్లుండ నొకరిపై నొకరేల దూషణగ్రంథములను వ్రాసెదరు? ఇప్పుడన్ననో యెవ్వరేని పుణ్యచరిత్రలను వ్రాసిన వానినసలే చూడరు. పైపెచ్చు గ్రంథము బాగుగా లేదనియు తప్పులున్నవనియు నీగ్రంథమును జదువ గూడదనియు నిందించెదరు. గాననిట్టివి చదువుట మానినచో నిట్టిగ్రంథములు బయలుదేరవని తలంచెద. పోనిండు. వీరుచేయు గ్రంథములుగాని విమర్శనగ్రంథములుగాని యేమైన స్థిరముగానుండునేమో చూతము, పైనిచెప్పిన భారతాదిగ్రంథములు గ్రంథకర్తలిప్పుడు తమస్థూలదేహముతో గనబడకున్నను కాలచక్రముయొక్క ధాటికాగియింతవఱకు తలలెత్తినవి. ఇపుడెత్తుచున్నవి. ఇకముందెత్తగలవు. అనినానమ్మకము. ఆధునికగ్రంథములన్ననో క్రొత్తగా వెలువడినరోజులలో 10-15 రోజులకన్న నెక్కుడు తలలెత్తుటలేదు. మఱియేమగుచున్నవి? గ్రంథకర్తలుచూచుచుండగనే తలలు వంచుకొని గ్రంథకర్త పెట్టెలలో చిమ్మెటపురుగులచేత నిత్యము బాగు చేయబడుచున్నవి.

ఇట్లనుటవలన నందఱిగ్రంథములిట్టులనే దాగుచునున్నవని నేను చెప్పుటగాదు. కాలచక్రధాటికాగి తలలెత్తదగి ప్రకాశించు పుస్తకరాజములుగలవు గాని యుసిళ్ళపుట్టలవలె పుట్టినంతటనే నశించుగ్రంథములే మొత్తముమీద నెక్కువగా ప్రబలుచున్నవి.

ఇంకొకటి, ఇప్పుడాంధ్రమున ననేకులు చాటుపద్యముల వ్రాయుచున్నారు. పొత్తములజేయుచున్నారు. వారుచేయుచున్న చాటుపద్యములను గ్రంథములోని పద్యములను ప్రకటనయగునని పత్రికలలో బ్రకటించుచున్నారు.

దానినిజూచి పలువురు పలువిధముల నొకసారి విమర్శ చేయుటకు ప్రారంభించుచున్నారు. ఇది కేవలమన్యాయము. ఏమందురేని యుద్ధము

ధర్మాధర్మములచే రెండువిధములని పండితవర్యులగు మీరలెఱిఁగినదియే కదా? అందు సమానబలముగల యోధులతో సమానబలముగలవారు యుద్ధముచేయుట. తాము విస్తారముగా బాణములేయుచున్నప్పుడు శతృవ్రాణకుండెనేని వానితో యుద్ధముమానుట. ఒకనిపై 5,6 గురొకతే సారి బాణము వేయకుండుట మొదలగు కార్యములుగల యుద్ధము ధర్మయుద్ధము. దీనికి వ్యతిరేకముగానుండిన యుద్ధమధర్మయుద్ధము. అధర్మయుద్ధముచూచినే భారతరణమున గురు, కృప, అశ్వత్థామ, ద్రోణ కర్ణాదులకెవకీర్తికలిగె, మఱియు గదాయుద్ధము, బాహుయుద్ధము, ముష్టియుద్ధము, ఖడ్గయుద్ధము, శిలాయుద్ధము, వాచాయుద్ధము, మొదలైన భేదములెన్నియో యీయుద్ధములోగలవు. యీయుద్ధములకన్నిటికిని పైని చెప్పిన గుణములచే ధర్మాధర్మములను భేదములుగలవు. తక్కిన యుద్ధములన్నియు దయాళురగు నాంగ్లేయుల ప్రభుత్వముచే నీకాలమున నంతగా లేకున్నను నీవాచాయుద్ధముమాత్రమిప్పటి కవులయందును విమర్శకులయందును ప్రబలముగానున్నదనుటకీవిమర్శనగ్రంథములే నిదర్శనమనుటనిర్వివాదాంశము, అటులైననీవిమర్శనములన్యాయములెటులౌనందురా? ఒకనిమీదనొకటె సారి 5,6, బయలుదేరి, 5, 6, గ్రంథములలోని తప్పులు అన్నియు ప్రకటించిన గ్రంథకర్తలేమి చేయగలరు. పైగానీవిమర్శనములలో మధ్యవీరిలోనొకరిపై నొకరు వ్రాయుచున్నారు. ఇట్టిమహాసంకులమగు వాచాయుద్ధమున ఎవరి మాటయెంతనిజమో నాబోటియల్పున కేమియు గోచరముకాకున్నయది, గాననోవిమర్శకావతంసులారా! మీకునావంటి మందబుద్ధికలవారి యందుదయగలిగి భాషాజ్ఞానముకలిగింపవలెనని యభిలాషయుండెనేని ద్వేషబుద్ధినిమాని యొకరితరువాత నొకరువిమర్శించుచు తప్పొప్పులను గనబరచుచు చేసిరేని యదియంతయు లోకోపకారమగును, ఇట్లుండెనేని గ్రంథకర్తలకును విమర్శకులకును శాస్త్రచర్యయే యుక్తముగాజరుగును

అదినావంటివారు గ్రహించి జ్ఞానమః సంపాదించుటకు మిక్కిలి యాధారమగును.

గానసోపండితోత్తములారా ! ఓకళావతంసులారా ! ఓవిద్వచ్ఛ్రేష్ఠులారా! ఓనిరహంకారచూడామణులారా! ఓవిబుధులారా ! నామనవి చిత్తగింపుడు, మీకువందన సహస్రములర్పించెదను. ఇట్లు చెప్పినందులకు నాపైనాగ్రహింపకుడు. నన్నుమన్నింపుడు. మీస్నేహితుడను. మీవిధేయుడను. గాన నాకుతోచుచున్న యొక్క చిన్నసంగతిని సావధానులరై చదివి నాప్రార్థననుకూలపరుపుడు. ఏమన ? మీరు చేయుచున్న గ్రంథములయందును విమర్శలయందును చేయబోవు గ్రంథములయందును విమర్శలయందును చదువరులకు బోధపడునట్లు గ్రంథములయందలిగుణములను విమర్శచేసి చదువరులకు కవిత్వమందును బదరచనయందును గల్పనాచమత్కృతియందును నభిరుచిగల్గునట్లు విమర్శచేయుచు తప్పులున్నపట్ల గ్రంథకర్తలను దిట్టుచు కేవలము తప్పులనే పట్టక తప్పొప్పులను రెంటిని సమదృష్టినిజూపించుచు విమర్శచేసెదరని నన్నునాకుతోచిన కొలది వ్రాసితిక్షమింప మిమ్ము వేడుచున్నాను.

నియతాహారము-దీర్ఘజీవనము.

ఆహారములేక మనము యేవిధముచేతనైనను ప్రాణధారణముచేయుట కష్టము. ఆహారముల వ్యత్యాసమునుండియె మనము ;అనేకసమయములప్రాణనష్టమును జేసికొనుచున్నారము. కావుననాయాహారమును నియమితరూపముగ నాచరించుట ప్రతిమనుజునకును కర్తవ్యమైయున్నది. నియతాహారమునుండి ప్రాచీనులు ఆరోగ్యవంతులై చిరకాలము జీవించగలిగిరి. ప్రకృతము దేశమున అకాలమరణముల సంఖ్యయధికమగుచున్నది. మనయొక్క ప్రకృతులకును, దేశముయొక్క శీతోష్ణస్థితులకును, పరంపరాగతనియమిత ఆహారములకును విరుద్ధముగ మన

మాచరించు అనియమితమును అసాత్మ్యములును నగునాహారముతె అందులకు ముఖ్యకారణములు. ఇట్టి తరుణమున దీర్ఘకాలజీవులగు మహర్షుల మార్గముల నన్వేషించి యాచరించుటచే దీర్ఘాయుర్లాభమును బొందగలము. పూజ్యులగు చరకులు "మాత్రాశీస్యాత్" అనగా "ప్రతిమనుజుడును మితముగ భుజించుట యవసరము" అని బోధించియున్నారు. ఈపరిమితభోజనము వారివారి జఠరాగ్నిని అనుసరించియు, గురుగుణముగల (అనగా త్వరగా జీర్ణముగాజాలని) గోధుమలు, సెనగలు, లఘుగుణముగల (త్వరితముగ జీర్ణమగు) వరిబియ్యము మొదలగువాని ననుసరించియు నున్నయది. ఇందు లఘుద్రవ్యమున వాయు, అగ్ని, ఈ రెండుభూతగుణముల యాధిక్యతయు, గురుద్రవ్యమున సోమగుణపృథ్వీభూత గుణముల బాహుళ్యతయు నుండియున్నవి. ఈకారణములనుండి సమస్త లఘుగుణద్రవ్యములును సామాన్యమగు జాఠరశక్తిచేతను జీర్ణమైత్వరలో తృప్తిని గలిగించును. గురుగుణముగల ద్రవ్యములు ఇందుకు విపరీతములై జీర్ణమగుటకు అధిక జఠరాగ్ని నపేక్షించుచున్నవి. శారీరకపరిశ్రమము లేక యెట్టి గురుపదార్థమునుగాని కడుపునిండ భుజించకూడదు. ఆమాశయము నాలుగు భాగములుగాజేసి అందు గురుద్రవ్యములను రెండుభాగములయందును లఘుద్రవ్యములను రెండుభాగములకన్న యధికముగను ఒక భాగము ఉదకముచేతను నింపి మిగతనాలవభాగమును భుజించిన యాహారపదార్థములను జీర్ణమగుటకై విడువవలెననియు వైద్యాచార్యుల యభిమతము. ఈనియమములను, గురుద్రవ్యముల నియతిని గమనించక భుజించువారలు వెనువెంటనె విష్టబ్ధాది అజీర్ణములపాలగుచున్నారు. లఘుద్రవ్యభక్షణమున కొంచెము నియతినివదలినను, వారికి యెట్టి అజీర్ణాదివ్యాధులుగాని సంభవించుటలేదు. ఇందుచే లఘుద్రవ్యముల నియమమునువదలి భుజించవలెననిభావముగాదు. ఎద్దిగాని పైపరిమితుల ననుసరించియె భుజించవలెనని నియమము. నియమములను జవదాటక నియతకాలమున భుజించువాని జాఠరాగ్ని యెట్టియిడుములకును పాలుపడక బలము, వర్ణము, ఉత్సాహము, సుఖము, వీనిని హెచ్చించును. (ధన్వంతరి)

అదినావంటివారు గ్రహించి జ్ఞానము సంపాదించుటకు మిక్కిలి యాధారముగును.

గానసోపండితోత్తములారా! ఓకళావతంసులారా! ఓవిద్వచ్ఛ్రేష్ఠులారా! ఓనిరహంకారచూడామణులారా! ఓవిబుధులారా! నామనవి చిత్తగింపుడు, మీకువందనసహస్రములర్పించెదను. ఇట్లు చెప్పినందులకు నాపైనాగ్రహింపకుడు. నన్నుమన్నింపుడు. మీస్నేహితుడను. మీయభిధేయుడను. గాన నాకుతోచుచున్న యొక్కచిన్నసంగతిని సావధానులరై చదివి నాప్రార్థనననుకూలపరుపుడు. ఏమన? మీరు చేయుచున్న గ్రంథములయందును విమర్శలయందును చేయబోవు గ్రంథములయందును విమర్శలయందును చదువరులకు బోధపడునట్లాగ్రంథములయందలిగుణములను విమర్శచేసి చదువరులకు కవిత్వమందును బదరచనయందును గల్పనాచమత్కృతియందును నభిరుచిగల్గునట్లు విమర్శచేయుచు తప్పులున్నపట్ల గ్రంథకర్తలను దిట్టుచు కేవలము తప్పులనే పట్టక తప్పొప్పులనురెంటిని సమదృష్టిని జూపించుచు విమర్శచేసెదరని నన్నునాకుతోచిన కొలది వ్రాసికొనుమింప మిమ్ము వేడుచున్నాను.

నియతాహారము-దీర్ఘజీవనము.

ఆహారములేక మనము యేవిధముచేతనైనను ప్రాణధారణముచేయుట కష్టము. ఆహారముల వ్యత్యాసమునుండియె మనము అనేకసమయములప్రాణనష్టమును జేసికొనుచున్నారము. కావుననాయాహారమును నియమితరూపముగ నాచరించుట ప్రతిమనుజునకును కర్తవ్యమై యున్నది. నియతాహారమునుండి ప్రాచీనులు ఆరోగ్యవంతులై చిరకాలము జీవించగలిగిరి. ప్రకృతము దేశమున అకాలమరణముల సంఖ్యయధికమగుచున్నది. మనయొక్క ప్రకృతులకును, దేశముయొక్క శీతోష్ణస్థితులకును, పరంపరాగతనియమిత ఆహారములకును విరుద్ధముగ మన

మాచరించు అనియమితమును అసాత్మ్యములును నగునాహారములె అ
దులకు ముఖ్యకారణములు. ఇట్టి తరుణమున దీర్ఘకాలజీవులగు మహర్షు
మార్గముల నన్వేషించి యాచరించుటచే దీర్ఘాయుర్లాభమును బొంద
గలము. పూజ్యులగు చరకులు "మాత్రాశీస్యాత్" అనగా "ప్రతిదిన
ము మితముగ భుజించుట యవసరము" అని బోధించియున్నారు
ఈపరిమితభోజనము వారివారి జఠరాగ్నిని అనుసరించియు, గురుగుణము
గల (అనగా త్వరగా జీర్ణముగాజాలని) గోధుమలు, సెనగలు, లఘుగు
ణముగల (త్వరితముగ జీర్ణమగు) వరిబియ్యము మొదలగువాని ననుసరిం
చియు నున్నయది. ఇందు లఘుద్రవ్యమున వాయు, అగ్ని, ఈ రెండుభూ
తగుణముల యాధిక్యతయు, గురుద్రవ్యమున సోమగుణపృథ్వీభూత గుణ
ముల బాహుళ్యతయు నుండియున్నవి. ఈకారణములనుండి సమస్త
లఘుగుణద్రవ్యములును సామాన్యమగు జాఠరశక్తిచేతను జీర్ణమైత్వరలో
తృప్తిని గలిగించును. గురుగుణముగల ద్రవ్యములు ఇందుకు విపరీత
ములై జీర్ణమగుటకు అధిక జఠరాగ్ని నపేక్షించుచున్నవి. శారీరకపరి
శ్రమము లేక యెట్టి గురుపదార్థమునుగాని కడుపునిండ భుజించకూడదు
ఆమాశయము నాలుగు భాగములుగా జేసి అందు గురుద్రవ్యము
లను రెండుభాగములయందును లఘుద్రవ్యములను రెండుభాగములకన్న
యధికముగను ఒక భాగము ఉదకముచేతను నింపి మిగతనాలవభాగమును
భుజించిన యాహారపదార్థములను జీర్ణమగుటకై విడువవలెననియు
వైద్యాచార్యుల యభిమతము. ఈనియమములను, గురుద్రవ్యముల నియ
తిని గమనించక భుజించువారలు వెనువెంటనె విషబాధి అజీర్ణములపాల
గుచున్నారు. లఘుద్రవ్యభక్షణమున కొంచెము నియతినివదలినను, వారికి
యెట్టి అజీర్ణాదివ్యాధులుగాని సంభవించుటలేదు. ఇందుచే లఘుద్ర
వ్యముల నియమమునువదలి భుజించవలెననిభావముగాదు. ఎద్దిగాని పై
పరిమితుల ననుసరించియె భుజించవలెనని నియమము. నియమములను
జవదాటక నియతకాలమున భుజించువాని జాఠరాగ్ని యెట్టియిడుములు
కును పాలుపడక బలము, వర్ణము, ఉత్సాహము, సుఖము, వీనిని
హెచ్చించును. (ధన్వంతరి)

శ్రీమత్పరదేవతాయైనమః

దివాకరాస్తమయము

శ్లో॥ జ్యేష్ఠే సర్వగుణైః కనీయసి వయోమాత్రేణ పాత్రే ధియాం
గాత్రేణ స్మరగర్వఖర్వణపరే నిష్ఠాప్రతిష్ఠాశ్రయే
శ్రీహస్తే త్రిదివం గతే మయి మనోహీనే చ క శ్శోభయే
దత్తాశ్శుద్ధ మహో మహాత్మ్న విధినా భారోయ మారోపితః ”॥

(గోవిందకవిః)

మ॥ ఘనతేజుండు దివాకరుండనఁ “గృతఘ్నఘ్నుండు” తద్దేవుఁడే
ఘన సేవ్యాదికులం బిలన్ వెలసె సాయూజ్యస్థితిన్ వానితోఁ
బెనఁగన్ బాలుకృతఘ్ను లుండు నెడ రేపే వచ్చి సాక్షాద్వ్యధో
చను నోడించుఁ దమస్సమూహజలదస్వర్భానుకేతుప్రభల్ ॥ (గురుదక్షిణ)

మ॥ పరితస్సర్పదపారభాస్వరగభీపాంపరీమన్నతై
మిరభానుండు దివాకరుండు త్రిజగన్మిత్రుండు మందేహాధి
కక్రూరణోద్యోగి వెలింగ నార్యులు “కృతఘ్నఘ్నాయ దేవాయ” యం
చెలఁగన్ దస్కరకోటి కాల్కోలఁది నెంజేఁ బంపరై పాఱఁగన్॥

(గుంటూరిసీమ - ఉత్తరరంగము)

భారతమాతృపుత్రు లగునో సహోదరులారా!

దివాకరాస్తమయముంబోలె మత్సహాధ్యాయి దివాకర్లతిరుపతిశాస్త్రి గారి యస్తమయమును మనల నెల్లర నంధకారమగ్నులఁగావించినది ఎల్లెడలఁ బత్రికలద్వారమునను, సభలమూలమునను, జాబులకతనమునను ఆతనికుటుంబము నెడలను, నాయెడలను మీరు చూపెడిసానుభూతికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను. మీలోఁ బలువు రిమ్మహాకవి జీవితచరిత్రమును ద్వరలోఁ బ్రచురింపవలసినదిగా నన్నుఁ బ్రేరేపుచున్నవారు. ప్రస్తుతము నాయవస్థ యెట్టులున్నదో మొట్టమొదట నుదాహరించినగోవిందకవి శ్లోకమువలన మీకు విదితమే కాన నియ్యెడ మరల దానిఁగుఱించి విస్తరింపక ప్రకృతముపక్రమించుచున్నాఁడను.— మనకథానాయకుఁడగు తి

రుపతిశాస్త్రి శతావధానిగారినివాసము ప్రస్తుతము కృష్ణామండలముగాఁ బరిగణింపఁబడు గోదావరీమండలములోని యెండగండి యనుపల్లెటూరు.

(జాతకచర్యనుండి)

శా॥ పేరిమఱ్ఱిఁ బోల్పెడి యిర్వురం దతఁడు దా కొల్లాటివాఁ డీతఁ డా
రామద్రావిడశాఖవాఁడు మఱి తద్గ్రామంబు "జ" ల్లాఖ్యమా
సీమన్ బోల్పెడి "యెండగం"డితఁడు తత్సీమేతరం బైన "యే
నా" మన్ గ్రామమువాఁడు దైవ మెటు సంధానంబుఁ గల్పించెనో॥"

నే నింతకుమున్నె వ్రాసియుంచిన జాతకచర్యాగత మగు పైపద్యమువలననేమి అనుపదమే యుదాహరింపఁ బోయెడి తిరుపతిశాస్త్రి రచించిన పద్యములవలననేమి యిమ్మహాకవివంశము గోత్రము లోనగునంశములు విస్పష్టపడఁగలవు.

(దేవీభాగవత ప్రథమస్కంధమునుండి)

సీ॥ సతతాగ్నిహోత్రదీక్షాశాలి ధన్యుఁ డంతర్వేది యెవనిముత్తాతతాత
యెవనితాతకుఁ దాత యీరేడు విద్యలఁ బాటవమ్మున మించుపావకాలు
చదువుమైఁ దండ్రిశ్రీ ఘనుఁడు వేంకటజోగి తతకీర్తి యెవ్వాని తాతతండ్రి
సాంగవేదాధ్యేత యనఘచర్యుండు సుందరరాముఁ డెవ్వాని తండ్రితండ్రి
తే॥ గీ॥ సర్వశర్మస్వతంత్రుండు శాస్త్రవేత్త
యనఘుఁడు త్రియామయుఁడు వేంకటావధాని
యెవనిజనకుండు శేషమ యెవనితల్లి
మూఁగు రన్న లెవనికిఁ దమ్ముఁ డొకండు॥౧॥

సీ॥ హారితసగోత్రమ్ము యాజుషశాఖ దివాకరవంశ మెవ్వాని కలదు
సుప్పలూర్యన్వవాయుఁడు రామజోగిసిద్ధాంతివర్యుండు మాతామహుండు
జనకుండు శంకరశాస్త్రి సుబ్బమ తల్లి సూర్యప్రకాశుండు సోదరుండు
గాఁగలసాధ్వి వేంకటలక్ష్మి యనఘ చావలివంశజాత యెవ్వానితరుణి
తే॥గీ॥ గౌతమీమండలాంతరకలిత యెండ - గండి యనుగ్రామ మెవ్వాని కాపురమ్ము
నతఁడ వెలనాఁటివాఁడను వితతయశుఁడఁ। బేరు తిరుపతి పండితులార! వాడు॥ ౨

(పాఠాంతరము)

సీ॥ హరిదశ్వపూజాపరాయణత్వప్రసంగమువాఁడు తండ్రి వేంకటవధాని
అన్న మెన్నం డేరికైన లేదననియుత్తమురాలు తల్లి శేషమ సుసాధ్వి
ఆజన్మధర్మవిద్యాధ్యాపకత్వ మింపగువాఁడు గురువు బ్రహ్మయ్యశాస్త్రి
గోచి పెట్టక మున్న కోమలకవిత చెప్పినవాఁడు సహపాఠి వేంకటకవి॥
తే॥ గీ॥ లలితగుణనిధి వేంకటలక్ష్మిపత్ని — కలితకవితావిలాసిని వలపుసాని
ఉండుగ్రామంబు జిల్లలో నెండగండి - పేరు తిరుపతి పండితులార! నాకు॥ 3॥

(బాలరామాయణ నాటకమునుండి)

సీ॥ తనకు వేంకటశాస్త్రి తగినసహాధ్యాయిగాఁ బాణినీయాబ్ధి కడచి రెండు
భాషలలోఁ దత్క్షణకవి యయ్యు ననేకముల్ శతలేఖినీకవిత్వ
తంత్రముల్ పెక్కు గ్రంథమ్ము లాతనిసహాయమునఁ గావించి యయ్యవసుఁ గూడి
శ్రీపోలవరపురీభూపాలుఁ డాంగ్లేయభాషాప్రవీణుండు బహుకళాధు
తే॥ గీ॥ రంధరుఁ డతిశాంతుండు సరసుఁడును నగు
రామచంద్రవేంకటకృష్ణరాయచంద్రు
నొద్ద బుధుఁడును గవియు మాన్యుండునై చె
లంగు తిరుపతిశాస్త్రి తెలుంగుఁ జేసె ॥ ౪ ॥

తిరుపతిశాస్త్రి స్వయముగా రచించిన పైపద్యము లతనికి సంబంధించిన యనేకాంశములను స్ఫుటముగాఁ దెలుపుచున్నవి. కాని మాతామహవంశమునుమాత్రము తెలుపుటలేదు. మాతామహులయింటిపేరు వారణాసివారు. తాతపేరు సోమయ్యగారు. మాతామహిపేరు సుబ్బమ్మ. మేనమామ గంగాధరశాస్త్రులుగారు. వీరు మంచిపౌరాణికులు. తిరుపతిశాస్త్రి పితృమాతృవంశములు రెండునేకాక భార్యవంశము సైతము వేదశాస్త్రసంపన్న మనునది మనకిచ్చోట గ్రహింపఁ దగినసారాంశము. బాలరామాయణ నాటకమునుండి యుదాహరించిన తుట్టతుదిపద్యము వలన మనశాస్త్రికిఁ గవిత యలవడినసందర్భము స్ఫుటమగుచున్నది కాని, అతఁడు వ్రాసినరీతి నాకిపుడు మిగుల విచారమును గలిగించుచున్నది. అతని కవితారచనకు నేను నిమిత్తమాత్రమైన నగుదుంగాని యంతమాత్రమున నన్నంతగా నెక్కి వ్రాయ వలసి యుండదు. దీనివలన నతనికవి

తాగురుత్వమును మనము తెలిసి కొనుటకన్నఁ గృతజ్ఞత్వమును స్థిరీకరించి కొనుట యుక్తము, మఱియు నీపద్యములో వెంకటశాస్త్రిసహితముగ నే శ్రీపోలవరపుజమీందారుగారి యాస్థానమందుఁ దాను గవిగా నున్నట్లు వ్రాసినదియు సుంతవిచార్యమే. నేను వారియాస్థానమం దున్నట్లు లెచ్చ టనేని వ్రాసియుంటినా? లేదు, అగుచోఁ గృతఘ్నుఁడను గావలయును. తత్త్వ మిది. వికారిసం॥ జ్యేష్ఠమాసములో శ్రీఖాసింకోట జమీందారు గారిసోదరీమణికి వివాహము కాఁగా నామహోత్సవమునకు శ్రీపోలవ రపు జమీందారుగారు లోనగుప్రముఖు లనేకులు విచ్చేసిరి. ఆమహామ హమునకు మేమిరువురమును నాహూతులమైతిమి; కాని తుదకు దేహా స్వాస్థ్యలోపమువలనఁ దిరుపతిశాస్త్రి రాలేదు. ఇతఁడుగూడ వచ్చునను తలఁపుతో నేనుమాత్ర మచటికి వెళ్లియుంటిని, అంతకుమున్నన్యోన్య పరిచయము లేని శ్రీజమీందారుగారికిని నాకును నచట స్నేహ మేర్పడి నది. ప్రసంగవశమున నింగ్లీషుభాషలోనున్న "ఆర్నాల్డు, మహాకవికృ తమగు లైటాఫ్ ఏష్యా" అనుబుద్ధునిజీవితము నాంధ్రీకరింప వలసినదని శ్రీవారు నుడివిరి. దానిమీఁద, హూణభాష రాని మాకది యెట్లు సాధ్య మగు ననిన శ్రీవారు తజ్జ్ఞులవలన భావమును విని యాంధ్రీకరింప వచ్చునని సెలవిచ్చిరి. మీరు కృతినాయకులుగ నున్నచో నాంధ్రీక రింతు మని పల్కితిని. మహాసంతోషము, మీరట్లు కృతి నొసఁగి మాసంస్థానమున నుండవలసినదని కోరిరి, మాలో నొకరము మీసన్నిధి నుండుదు మని నేను నుడివితిని. అట్లనుటకుఁ గారణము నా కెన్నఁడు గాని యొకరిసంస్థానమున నుండుట కిష్టము లేదు, ఈక్రిందిపద్యమువలన నాయూహ విస్పష్టపడఁ గలదు

(కామేశ్వరీ శతకమునుండి)

మ॥ నరసాధుల్ పలుమంది మిత్రులయి యున్నన్ గాని తత్సన్నిధిన్
స్థిరవాసం బొనరించు నట్టిపని నాచేఁ గాదు నీవంటి స

తృణకణాశాలిని కెంపఁగాఁ జెలఁగి విద్యాబుద్ధులన్నేర్పి నేఁ
బరుల న్నిత్యము గొల్వ టొప్పుగునె? యంబా! దేవి కామేశ్వరీ॥

ఈభావమును నేనుగీరతాదులలోఁ బలుచోట్ల వ్యక్తీకరించి యున్నాఁడను. అపుడపుడు సంస్థానములకు వెళ్లుటకును, ఎల్లపుడు నొకచోటనే కట్టుపడి యుండుటకును జాలవిషయములలోఁ జాలభేదము కలదని నానమ్మకము. ఇదికాక శ్రీవారికినినాకును పైప్రసంగము జరుగునప్పటికి నాకుఁ దలిదండ్రులు జీవించి యున్నారు. నేను వారి కేకపుత్త్రుఁడను, కావున వారినివాసమును వదలి అన్యత్రయుండుటకు వారంగీకరింపరు. తిరుపతిశాస్త్రిగారికి ముగ్గు రన్నలును నొకతమ్ముఁడును గలరని పైనుదాహరించినపద్యములు తెల్పును. తమ్ముఁడు దత్తుఁడైనను స్వగ్రామమున నుండి గృహసంరక్షణ సేయుటకు ముగ్గురన్నలు కలరు, ఇదియునుగాక అప్పటికే వారిసోదరులకు వారివారిసంసారములు దిద్దికొనుభారము వా రి వా రి శీ ర్ష ము ల పైఁ బ డి న ది, ఈ కా ర ణ ములన్నియు మనమున నిడికొని తిరుపతిశాస్త్రి శ్రీవారి యాస్థానమున నుండునుగదా యని నే నట్లు శ్రీవారితో నుడివితిని. పిమ్మట జమీందారుగా రందుల కంగీకరించి "లైటాఫ్ ఏష్యాను" నాకొసంగిరి, ఆవివాహానంతరము మాతిరుపతిశాస్త్రియు నేనును యథాపూర్వముగాఁ గలిసికొనినప్పుడు శ్రీజమీందారు గారికిని నాకును జరిగినప్రసంగము నతనికిం జెప్పి పుస్తకమును జూపితిని. దాని నతఁడు కైకొని యప్పుడు గుంటూరిలో హూణభాషోపాధ్యాయపదవిలో నున్నతనశ్యాలకులు బ్ర॥ శ్రీ॥ చావలి సూర్యప్రకాశరావు, బి. యే. యల్, టీ, గారివలన నభిప్రాయము వ్రాయించికొని తెచ్చి మొదటిభాగము నాకునొసఁగి తుదిభాగము తానుంచికొనెను. నరకృతి కనుక రచనారంభమునకే సుముహూర్తాదికము కుదురక చాలమాసములు గతించెను. ఉన్నదానిలో మంచిని జూచికొని: వికారి సం॥ ఫాల్గుణములో మొదలిడి యచిరమ్మున నా భాగ

ము నేను బూర్తిచేసి యతని భాగమున కెదురు చూచుచుంటిని; గాని యతఁడు మాత్రము పాలుమాలికచే దానివంక కేచూపక యుపేక్షించుటచే నంపకపోయెను. అంతట శార్వరిసం॥ వైశాఖమాసమునఁ బాలతేరు గ్రామమున శ్రీకిర్లంపూడి సంస్థానాధిపతుల మేనకోడండ్ర వివాహమునకు మేమాహ్వానింపఁ బడితిమి. అటఁ గలసికొనునప్పటికిఁ దనభాగము కొంత రచించి తెచ్చెను గాని మఱికొంత యింకను దరువాయి గలదు. ఆ వివాహపుదినములలో నిరువురమును గలసి దానిని బూర్తిచేసితిమి. మే మే గ్రంథమును రచించినను దినములలోనే కాని మాసములలోను వత్సరములలోను రచించునాచారము లేదు. బుద్ధి పుట్టుటయే తడవుగాని బుద్ధి పుట్టిన పిమ్మట రచనకాలస్యముండదని పలువు రెఱుఁగుదురు. పదపడి శార్వరిసం॥ జ్యేష్ఠమాసమున శ్రీవారికిఁ గృతి యొసఁగి యెవరియిండ్లకు వారేగితిమి. శార్వరిసం॥ శ్రావణమాసమున శ్రీవారి సంస్థాన పండితులుఁగాఁ దిరుపతిశాస్త్రి ప్రవేశించెను. కడచిన ప్రసక్తి యిటులున్నను బుద్ధచరిత్ర పీఠికలో నిట్లువ్రాయఁబడి యున్నది తిలకింపుఁడు——

"మహారాజశ్రీ పోలవరం జమీందారుగారు...... తగినవారిని బ్రతీక్షించుచు నొకనాఁడు తమదర్శనమునకు వచ్చియున్న మమ్ముంగాంచి"

పై పంక్తులవలన బుద్ధచరిత్ర తెలిఁగింపుఁడని శ్రీవారు మాతో బ్రసంగించు నప్పటికి మేమిరువురమును వారియెదుట నున్నట్లే స్థిరపడుచున్నది; మఱియు నిద్దానిం గనుఁడు.

[శ్రీకృష్ణనిర్యాణమునుండి]

సీ॥ "రచియించివాఁడ బుద్ధచరిత్ర కృతిగాఁగ"

దీనింబట్టి బుద్ధచరిత్ర కేవలము తిరుపతిశాస్త్రిరచనయే యనిస్థిరపడుచున్నది. దీనింబట్టియే నిన్న మొన్నటి యాంధ్రపత్రికలో బుద్ధచరిత్ర తిరుపతిశాస్త్రిప్రత్యేకకృతులలోఁ జేర్పఁబడినది. ఇందులకుఁ బోల

వరపు జమీందారుగారియొద్దఁ దిరుపతిశాస్త్రి యొక్కఁడే యుండుట సా యపడుచున్నది; కాని బాలరామాయణాదికమువలె బుద్ధచరిత్ర మాత్రము తిరుపతిశాస్త్రి ప్రత్యేకరచనకాదు. బుద్ధచరిత్ర రచించినపిమ్మట శ్రీవారియొద్ద తిరుపతిశాస్త్రి ప్రవేశించెనే కాని యంతకుఁబూర్వము గాదు. బుద్ధచరిత్ర నతనిప్రత్యేకకృతులలోఁ జేర్చుట మాలో నొకరి ప్రమాదపువ్రాఁతవలననే కాని యాంధ్రపత్రికవారి ప్రమాదమువలన మాత్రము గాదు. ఈకలగూరగంపవ్రాఁత కర్థమే లేదు. దీనిం జూడుఁడు.

(బుద్ధచరిత్ర పీఠికనుండి)

"చ॥ తిరిగితి మెల్లదేశము లదేపనిగా నిఁకమీఁద దేశసం
చరణ మొనర్పఁగా విసువు చాల మనమ్మునఁ గల్గె నయ్య యీ
తిరుపతివెంకటేశ కవిధీరుల నొక్కఁడ నుండఁజేసి భూ
వరసభలందు ఖ్యాతిని వశ్యము చెందుము కృష్ణభూవరా॥

అని కోరికొని నాటఁగోలె నాప్రభువుచేఁ బోషింపఁబడుచుఁ దదాస్థానమందే యుంటిమి"

ఈవ్రాఁత మేమిరువురమును బోలవరపుజమీందారుగారి యాస్థానమందే యున్నట్లు బోధించుటయేగాక పైఁగా మాయునికికి శ్రీవారి కోరికి కారణముగాక మాప్రార్థనమే హేతువని తెల్పుచున్నది. తక్కిన దటులుంచి మేమిరువురమును శ్రీవారియాస్థానకవులుగా నున్నట్లు చదువరు లెవరేని యెఱుఁగుదురా? దీనికెంత యర్థముకలదో మున్నుదాహరించిన

సీ॥ రచియించినాఁడ బుద్ధచరిత్ర కృతిగాఁగ—

అను తిరుపతిశాస్త్రిగారి యేకవచనప్రయోగమునకును నంతే యర్థము కలదని చదువరు లరసి బుద్ధచరిత్రకు సంబంధించిన శేషము వినుఁడు. ఇంగ్లీషునుండి యాంధ్రీకరించినవి 600 పద్యములు. వీనిలో 400 పద్యములు వెంకటశాస్త్రివి. 200 పందలు తిరుపతిశాస్త్రివి. తిరుపతిశాస్త్రి

200 వందలలోఁ గొన్ని వెంకటశాస్త్రివికూడఁ గలవు. బుద్ధచరిత్ర తృతీయాశ్వాసమున ౧౮-వ పుటలోని

“ఉ॥ అటులా వెన్నుని బంపి చేర”

అనుపద్యము మొదలుకొని తిరుపతిశాస్త్రికవిత్వము. ఇపు డొనర్చినవ్యాఖ్యానమువలన మొదట నింగ్లీషునుండి యాంధ్రీకరించినయాఱు వందలపద్యములలో మామాకవిత్వములు విడఁదీయుట కడుసుకరమే కాని యిటీవల నీయాఱునూఱులలో మఱి నాలుగునూఱుపద్యములు సుమారు సంస్కృతమునుండి యాంధ్రీకరించి తిరుపతిశాస్త్రి సందర్భోచితముగా నెల్లెడలను గలిపి ముద్రింపించెను. జమీందారుగారు దీనిముద్రణసమయమునకు క్షేమేంద్రకృతమగు బుద్ధజన్మ అనుపొత్తమును అశ్వఘోషకృతమగు బుద్ధచరిత అను పొత్తమును దెచ్చి యటులొనర్ప వలసినదని యానతిచ్చుసమయమునకు వెంకటశాస్త్రి ప్రాణాపాయకరమగు దీర్ఘవ్యాధిలో నుండుటచేఁ దిరుపతిశాస్త్రి స్వయముగనే యీరెండు గ్రంథములను నాంధ్రీకరింపవలసినవాఁడయ్యెను. కావున నిపుడు ముద్రింపఁబడిన 1002 పద్యములు గల బుద్ధచరిత్రలోఁ దిరుపతిశాస్త్రిగారివి 600నూఱులును వెంకటశాస్త్రివి 400 నూఱులును ననిచదువరు లరయ వీలగునేకాని యెవరికవిత్వమేదో ధ్రువముగా నిర్ణయించుకొనుటకు మాత్ర మాధారము లేదు. వెంకటశాస్త్రి అది మొదలు: చాలకాలము వ్యాధిగ్రస్తుఁడుగనే యుండెను. అట్టిదుస్థితిలో నున్నదినములలో నాంధ్రీకరింప మొదలిడిన దగుటచేతనే కదా? బాలరామాయణనాటకప్రస్తావనలో మామాయేర్పాటునకు భిన్నముగా

“తిరుపతిశాస్త్రి తెలుంగుఁజేసె”

అని యుతఁడేకవచనప్రయోగమున ప్రారంభించెను. మరల వెంకటశాస్త్రి సజీవుఁడై తనతో యథాపూర్వముగాఁ గలిసి గ్రంథరచన చేయునని యుతఁడుకలలో నైన దలంచుచో రచన తనయొక్కనిది యేదైనను

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు ౨౭

పంచచామరము.

" అఖండశీల దోషముక్త యస్మదీయ యైన యా
సఖీలలామఁ గూడి యుండి సౌఖ్యమందునట్లుగన్
ముఖేశ్వరీ ! యనుగ్రహింపుమా" యటంచు నిట్లు నలుం
డఖండమైనయట్టి స్తోత్ర మాచరించి వేఁడినన్ ౨౮

తే॥ అమ్మహేశ్వరి "యట్లకే యగుత" మని ప్రతిజ్ఞఁ జేయుచు నాతని దృష్టిపథము
దాఁటె, నమ్మహీజానియుఁ దత్ప్రీతిభంగి దమయంతిఁ గూడి సంపదలఁ బొదలె, ౨౯

—: నలేశ్వర మాహాత్మ్యము :—

ఆ॥ తత్సమీపమందు దనరు నలేశ్వరు దర్శనమునఁ బాపతతి తొలంగు,
మూఖకుక్లపక్షి మానక కనువాని చర్మగదము లడఁగు, సౌఖ్యములబ్బు ౩౦

వ॥ మఱియును బరమపదంబుం బ్రాప్తించెడి, నన్నలేశ్వరలింగంబునకుం దరస్వ
చ్ఛోదకపూరితంబును మత్స్యకూర్మసమాకీర్ణంబును బద్మినీఖండమండితంబును నగు నొ
క్క కుండంబునుం గల, దందు సోమవాసరప్రత్యూషంబునవచ్చి నీరాడినజనంబు ను
గ్రామయగ్రస్తంబయ్యును మరలఁ జక్కంబడుఁ, దన్నుఁ బ్రతిష్ఠించునప్పుడ యీశ్వరుండు
పరితుష్టుండై నీకేమికార్యమని యడుగుటయు నలుండు ౩౧

తే॥ " ఇచట సన్నిహితుండవై యెప్పుడును సర్వలోకహితార్థము సర్వరోగ
నాశనార్థము నుండు మో నగనివాస!" యనుటయును శంకరుం డిట్లనియె మరల,

ఉ॥ " ఏను ద్వదుక్తి మీఁద నిట నిందుదినంపు టహర్ముఖంబునన్
మానక యుంటఁ దుఃఖమును మానుపు టట్టములన్ సమస్తరు
గ్ణానికిఁగా వసింతు నృప! యయ్యెడ నీపరిశుద్ధకుండికన్
స్నానము చేసి నన్నుఁ గడుశ్రద్ధఁ గనుంగొనువాని మేనునన్ ౩౩

చ॥ కలిగిన యెల్లరోగములు గ్రక్కునఁ బాయు, హిమాంశువాసరం
బుల వరుణుండు దోచునెడఁ బూనిక నీ యమలంపుఁ గుండమం
దొలసెడిమృత్తికం దనదునొల్లవి లిప్తము చేయువానికిన్
దొలఁగు సమస్తబాధ్యములుం, దోడన పుష్టిగలాఁడు గూడనౌ, మఱి ౩౪

కం. మఱియును నిష్కాముఁడయి నరుఁడయ్యెడ బాదుపూజనముఁ జేయుచుఁగా
కలిమలతతి కవ్వాఁడును బరిపూతదుష్క్రియతఁ బరమపదముం బడయున్" ౩౫

వ॥ అని యిట్లువక్కాణించి త్రైలోక్యదీపకుండును భగవంతుండును నగు నా హారుండు దీపంబువోలెఁ దక్షణంబ యంతర్ధానంబునొందుటయు నలుండును సంతుష్టుండై పెద్దకాలంబు తద్దేవుఁ బూజించి చమత్కారపురస్థితులగు బ్రాహ్మణులనెల్లను రావించి ౭౬

తే॥ "ఈసదాశివు మీపాలి నెనయు నేను సుప్రతిష్ఠించియున్నాఁడ విప్రులార!
యేతదీక్షణ మొనరించి యేగుజనుల నొరఁ బీడాపిశాచముల్ చేరకుండు, ౭౭

చ॥ ఇపుడ స్వరాజ్యమేలుటకు నే నిషధాపురి కేగుచుంటి, నీ
త్రిపురహరుఁ సమాహితమతిం గొలువుం"డన వారలెల్ల, "రా
నృప! భవదీయదేవునకు నిత్యనివేదన దీపదానముల్
విపులముగాఁగఁ జేయుదుము వేడ్క నుత్సవముల్ రచింపుచున్, ౭౮

కం॥ మాకొడుకులు మనుమలు మును మాకులమునఁబుట్టినట్టి మహితులుసహితం
బీకార్యమునఁ బ్రమత్తులుగాకుండెదరేల భయముగలిగెడి నీకున్" ౭౯

వ॥ అని యిట్లువాక్రుచ్చుటయు నలుండు పరమహర్షంబునొంది పేరెలుంగున వారలకుఁ బ్రణామంబులు నివేదించి ప్రశంసితుండై పయనంబుసలిపె"నని వచించి సూతుండు మఱియునిట్లనియె, ౮౦

— సాంబాదిత్య మాహాత్మ్యము —

ఆ॥ "తత్సమీపమందు తనరు సాంబాదిత్యు దర్శనము సమస్తతర్షదంబు,
మాఘశుక్లసప్తమీ ఖరకరవాసరమున నైన నరకము దొలఁగు, ౮౧

సీ॥ సంతతస్వాధ్యాయసక్తిమై వర్తించి వేదవేదాంగము ల్వే పఠించె,
నిత్యసత్యవ్రతనియతిఁ బ్రవర్తించి శాంతిని జేకూర్చె స్వాంతమునకు,
ద్విజదైవతముల సంతృప్తులంగావించి వఱలెఁ గృతజ్ఞుఁడై వారిపట్ల,
అత్యంతసౌశీల్య మధిగమించి యొనర్చెఁ బెక్కధ్వరములఁ దాఁ బ్రీతితోడ,
అటుల గాలవమునివరుఁ డపరవయసువచ్చునంతకును సంతానవాంఛదీఱ
కెదఁ గరంబు విచారించి యిచటఁ బ్రోల్లి సూర్యునారాధనముసేసె నార్యులార! ౮౨

సీ॥ వానకాలములలోన వర్షించునెడఁగూడ వ్యోమమధ్యంబునం దుండియుండి
చలికాలములలోన వలికోర్చి చలముమై సలిలాశయములందు నిలిచినిలిచి
వేసవినెలలలో వెఱదీఱ కొక్కింత కాళ్లు పంచాగ్నులం గ్రాఁగి క్రాఁగి
సకలేంద్రియములును స్వాధీనమై పడియుండ నిట్లుపవాసము ల్సలిపి సలిపి
కల్గు తక్కటిపనులెల్లఁ గట్టిపెట్టి యొక్క పెనుమక్కువ కోరఁ జేరి
సాంబుసాదిత్యు నిలిపి తత్సమ్ముఖమున నురుతపంబును నతఁ డిట్లుజరుపుటయును ౮౩

కం॥ పదునేనవవర్షంబున సదయుండయి మత్తినుండి సరసిజమిత్రుం
"డిదె నీకోరిక చెప్పు, మయ్యది దుర్లభమైన నిత్తు"నని వచియించెన్, ౯౪
ఉ॥ సాంబుడు గాలవుండు "గ్రహనాథ! యపుత్రుఁడ నేను, బశ్చిమం
బౌవయ సేగుడెంచె, నటులౌటను వంశవివృద్ధికారకుం
డై తనయుం గలట్టి యొకయాత్మజు నే దయసేయవే" యటం
చీవిధి వేఁడుకొంటయు దినేశ్వరుఁ డాతనితోడ నిట్లనున్, ౯౫
సీ॥ "చక్కఁదనమునందుఁ జక్కఁగవిలు కానివాని కొక్కింతయుం దీసిపోఁడు;
ఆత్మయశశ్చంద్రికావతంసములచేఁ దైనేయు దిగ్వధూకర్ణములను,
ప్రతివాదిపండితప్రజ నోర్లుమూయించు శాస్త్రవివాదము ల్సలుపుపట్ల,
తుదముట్టఁజదువు నెందును దప్పరాకుండుమాదిఘనాంత మామ్నాయములను,
వీతనయుఁడుగాక నీతనయుం డిట్టిఁడగుచు నుద్ధరించు నన్వయంబు,
అవనిఁ జెల్లు నతని కాఖ్య సాంబాదిత్యుఁడని మదర్పగొల్చి కనికతన" ౯౬
తే॥ భక్తి నెవఁడేని యగుఁగాక పదియు రెండుసప్తమీయుక్తభానువాసరము లుపవ
సించి యే నిష్టదర్పఁ బూజించు నెడలఁ దప్ప కన్వయవృద్ధికృత్తనయుఁ గాంచు" ౯౭

వ॥ అని యిట్లువక్కాణించి దివాకరుండు విరమించుటయు గాలవుండు ప్రివ్వా
ష్టాంతరంగుఁడై నిజమందిరంబునకుం జని వాతిపీక్ష్ణంబగు కాలంబునన యాదేవుండు చెప్పిన
చొప్పున సర్వలక్షణలక్షితుండగు తనయుంగని పటువృత్తుకతుండగు దేవు ననుగ్రహం
బున జనించినవాఁడగుట వటేశ్వరుండని పేరిడి క్రమంబుగఁ దత్పుత్రులం బౌత్రులం
గూడఁ బొడగాంచి మహాతపశ్చరణంబున సూర్యుం గలసె, వటేశ్వరుండును బితృప్రతి
ష్ఠితుండగు నాదిత్యున కతిమనోహరంబగు నాలయంబొకటి కట్టించి పూజించుటయు
నది మొదలా దేవుండు వటాదిత్యసంజ్ఞ నపుత్రికులకుఁబుత్రులనొసంగుచు భువనత్రయం
బున విఖ్యాతుండయ్యె, మఱియును ౯౮
కం॥ అగుఁగాక వర్షశతముల, దగుగాక భగాప్పతామయువ్రజ మఱి, తా
నగుఁగాక గొడ్డురాలును, నగు గర్భిణి సాంబసూర్యు ననుకంపమెయిన్, ౯౯
ఆ॥ సుతులనీయ సాంబసూర్యుండు కలుగంగ దానమేల,యింక ధ్యానమేల,
ఉపవసించి యెవ్వో యుత్తమవ్రతముల సలుపుటేల,మఱియు జపములేల, ౧౦౦

—♦ గాంగేయయాత్ర ♦—

క॥ ఆపుణ్యక్షేత్రంబుననే పృథివీసురగణంబు లిదియు క్తమనక్
శ్రీపతిభక్తుఁడు భీష్ముఁడు స్థాపించెను సూర్యదేవుఁ దద్విధమునఁ దాన్, ౧౦౧

తే॥ శంతను క్షితిపతివల్ల జహ్నుతనయ గాదవినట్టివాఁడు భద్రవిష్ణుఁ, డూర్ధ్వరేతుఁ,
దశదిశకిని జామదగ్న్యునకు శిష్యుఁ డయ్యె యుద్ధ శస్త్రాస్త్రంబులను భోగముగుచుఁ దొల్లి"

క॥ ఇరువదిమూఁడుదివసంబులు విరమింపక యంబరంబున వీరిరువురు న
ట్లురవడి దురమొనరించుచు సరసిజభవముఖ్యసురులు చనుదెంచి తుదిన్ ౧౦౩

క॥ వారింపఁజేసి త్రిదివముఁ జేరిరి, యంబయును వతము చేయుచు ముముక్షా
భారమునఁ గనుల నీరము గాఱఁగ జని యందునగ్నిఁ గ్రక్కునఁబడియెన్, ౧౦౪

వ॥ అట్లుపడి క్రోధతామ్రితనయనగుచు నదీపుత్రుం బాడఁగాంచి యిట్లనియె, ౧౦౫

క॥ "కామార్తురాలనగు నన్నుఁ బ్రేమింపక యిట్లు వదలిపెట్టితి కావున్
నీమరణార్థము క్రమ్మఱ నే మహిఁ జనియింతుఁ జూడుమీ గాంగేయా! ౧౦౬

ఆ॥ స్మృతుల శాస్త్రములను జెప్పఁగాఁబడు ధర్మము ప్రమాణమయ్యెనేని నిన్నుఁ
జెందుఁ దప్పకుండ స్త్రీహత్య పాపమ్ము త్రిపథగాతనూజ! యపటుతేజ!" ౧౦౭

వ॥ అని యిట్లు శపియించి భస్మీభూతయగుటయుఁ గురుపితామహుండు కరుణా
విష్టుండై మార్కండేయునకుం జని సవినయంబుగ నిట్లనియె, ౧౦౮

ఆ॥ "ఆర్య! కాశిరాజునాత్మజ తనచావునకని యఘము నాకుఁ గలుగుననియె;
నదియదియె రీతి నగునొకో యనుశంక వొడమె, నున్నరూపు నుడువుమయ్య" ౧౦౯

వ॥ అనిన విని మార్కండేయుం డిట్లనియె, ౧౧౦

ఉ॥ "ఎవ్వనియజ్ఞమూలమున నింతియు బ్రాహ్మణుఁడున్ గతాసులై
యవనికిఁ బాసిపోయెదరొ యయ్యఘ మాతనిఁజేరఁగాన నీ
వితరమెఱింగి చెప్ప నిజవృద్ధినిఁ గోరుచునుండు తిట్టుఁగా
శరమతిసేయఁగాఁ ద్విజు నంగనఁ గోపము సేయరా దిలన్, ౧౧౧

క॥ అందును వరాకి యిది, నీయం దనురక్తయును, మఱి స్వయంవరమున నీ
పొందినది, కానఁ దత్స్మృతి నెందులకీశ నీకుఁ బాప మేర్పడకుండున్?" ౧౧౨

చ॥ అనవుడు జాహ్నవీతనయుఁ "డార్య! యిదే నిజమైన శుద్ధికై
ఘనమగు దానశీల వ్రతము కావింపంబో మఱొండొ నిష్కృతిన్
వినిచి కృతార్థుఁ జేయు" మని వేఁడ మృకండుని యాత్మజాతుఁ డి
ట్లనుఁ "బదివందిబ్రాహ్మణుల నంగనలొక్కట పోటియయ్యెడిన్, ౧౧౩

క॥ కావున స్త్రీవధ యతిపాపావహ్యముద్దానిఁ దీర్థయాత్రయు పాపం
గావలయుఁగానియన్యము లేదియు దక్షులుగా, వింకేమనవలయున్" ౧౧౪

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు గాంగేయుండు తీర్థయాత్రాపరుండై ధరణీమండలంబు పరిభ్రమింపుచుం గ్రమంబుగఁ జమత్కారపురంబునకుం జని యందలి గయాశిరంబుం గని సుస్నాతుండై విధియుతంబుగ శ్రాద్ధంబాచరించుసమయంబునను నభోమార్గంబున ౧౧౫

ఆ॥ "పేరుపేరువరుసఁ బితరులం బిలుచుచుఁ బిండములను నేల పెట్టెదయ్య?
ముట్టరెవరునవ్వి పుత్రక! స్త్రీహత్యతోడఁ గూడియున్నవాఁడవగుట, ౧౧౬

క॥ కల దిచ్చటికి సమీపస్థలిఁ బదమటిదెసను భీష్మ! శరిష్టాఖ్యం
బొలిచెడి తీర్థం,బట మంగళవాసరకృష్ణషష్ఠి స్నాతుఁడ వగుమీ, ౧౧౭

క॥ ఇది యామషష్ఠీరసమ, సుదినము సంప్రాప్తమయ్యెఁ జూడఁడుమిఁక, వే
పద, యట స్నానమొనర్పుమ, వదలును స్త్రీహత్య, తొంటివాసి లభించున్ ౧౧౮

ఆ॥ నేను నీదుతండ్రి జముగా గాంగేయా! శంతనుఁడ శీతచంద్రముండ,
నీకుఁ బ్రాప్తమైన నీచపు స్త్రీహత్య వదలఁ బందలంచి వచ్చినాఁడ" ౧౧౯

వ॥ అని వినవచ్చుటయు భీష్ముండు తత్క్షణంబ తత్తీర్థంబునకరిగి సమాహితమతిని సమాచరితస్నానుండై శ్రాద్ధంబు నిర్వర్తించె, నంత శంతనుండు మగుడఁ జనుదెంచి యాకాశపథంబునుండియు "యపగతపాపుండ వైతి వాత్మాలయంబునకరిగి రాజ్యముం గైకొమ్ము పో" మ్మని చెప్పుటయు నమ్కురుశ్రేష్ఠుండు తత్తీర్థమహిమంబున కచ్చెరుపడి వాను దేవాత్మకంబగు నర్చను బారిజాతమయంబును బంకజహితలక్షణలక్షితంబును సుప్రమాణంబును సురూపంబును నగు మూర్తిని శివలింగంబును దుర్గను విధిదృష్టంబగుకర్మంబున సుప్రతిష్ఠించి తత్పురసంభవులగు భూసురుల నెల్లరను రావించి వినయవినమితోత్తమాంగుండగుచు నిట్లనియె, ౧౨౦

ఉ॥ "స్వర్గతులైన నాదు పితృసంతతిచేతను బ్రేరితుండనై
ధర్మముఖేష్టదైవముల భక్తిఁ బ్రతిష్ఠ యొనర్చి యిచ్చటన్
దుర్గములట్లు కోవెలల నూత్నముగన్ రచియించినాఁడ న,
న్మార్గులు మీరు,వానిఁ గరుణామతిఁ బాలనసేయుఁ డో ద్విజుల్!" ౧౨౧

వ॥ అనినవిని పుడమివేల్పు లిట్లనిరి, ౧౨౨

చం॥ "చనుచను భీష్మ! నీయెడలఁ జాలననుగ్రహముంచి యుందు నీ
వునిచిన దేవతాళిలకు నుత్సవపూజలఁ జేతుమేము, నీ
వినయవిధేయుఁ గనిన వేడుక యయ్యెనుఁ గావఁ దృప్తిమై
ఘనవర మీయనుంటి, మెదికావలెనో వివరింపు చెచ్చెరన్, ౧౨౩

చం॥ అనుటయు భీష్ముఁ డిట్లను "నార్యులు మీరు పవిత్రమందు శే
షునవర, మైన మీదునడి కాదనఁగూడ, నిటన్ స్థిరాత్మ నే
మనిచిన దేవతాశిలల గొల్చను బూజనము లొప్పనర్చు స
జ్జనుల మనోరథంబులు వెసన్ సమకూర్పఁగఁ జేయుఁడీ దయన్" ౧౨౪

వ॥ అని విని బ్రాహ్మణు "లయ్యా భాద్రపదసప్తమీభానువాసరంబున భాస్కరునకును జైత్రశుద్ధాష్టమీచతుర్దశీతిథుల శంకరునకును శయనబోధనద్వాదశీదినంబుల జనార్దనునకును నాశ్వయుజశుద్ధనవమిని దుర్గకును సర్వదా సమాహితులమై నీయందలి స్నేహంబున గీతవాదిత్రనిస్వనంబులతోడను జిత్రంబులును వేలువేలువిధంబులును నగు హాస్యలాస్యంబులతోడను మహోత్సవం బాచరించెద, మేమానవుం డచట నిత్యంబును శ్రద్ధాయుతుండై గీతాదికం బొనరించు నాఁడు పరమపదంబుఁ బడయంగలిగెడి, మేమును వాని యెడఁ బ్రీతమానసులమై మనోరథంబులఁ బూరించుచుండెద" మని నాగరు చ్చుటయు శివలింగంబునకుఁ బ్రాగ్భాగంబునందుండు కూపికం ద్రిపథగామినియను గంగనంతరమున్న స్థాపించియున్న గాంగేయుండు ద్విజసత్తములం బూజించి మఱియు నిట్లనియె, ౧౨౫

— శివగంగామాహాత్మ్యము —

శా॥ మేనన్ స్నానముచేసి దీననను స్వస్వత్యర్ఘ్యముం జేర్చువాఁ
డా నేనఃపరిముక్తుఁ, డూర్ధ్వగతులుం బ్రాప్తించు నవ్వాని, కీ
స్థానంబందున నవ్వటాలకయినం దర్ఘ్యేతరం బాడు న
వ్వానిం గాలునిమాత తీవ్వకొని పోవం జాతు రంతంబునన్" ౧౨౬

వ॥ అని యిట్లు వక్కాణించి కురుపితామహుండగు నాభీష్ముండు పవిత్రమోదవార్ధిం దేలుచు స్వపురంబునకుఁ జనియె" నని చెప్పి సూతుండు వెండియు నిట్లనియె, ౧౨౭

ఉ॥ "అచ్చటఁ బౌండ్రకాఖ్యు నొకయంఘ్రిజుఁ డర్భకతాప్రసక్తిమై
నిచ్చలు నాటలాడుచును నెచ్చెలి పుస్తకమున్ హరించి" యీ
వెచ్చటొ దాఁచితి" వ్మనుచు నిట్లడుగంబడి కూడ గాటపుం
బొచ్చెముతోడ "నే నెఱుఁగఁబో" యని బొంకులు చేసె నేమనన్, ౧౨౮

కం॥ "అనయము మీరు పఠించెడి ఘనపుస్తకమును హరింపఁగఁడఁగుదునే నేన్,
గనుగొనుఁ డెచటనో యుండెను" నని పెద్దయు బొద్దు వారి నలజడిగుడిపెన్, ౧౨౯

ఆ॥ హాస్యభావమునన హరియించియుంటఁ గొంతకాలమిటుల గోడుగుడిపి
తుద కొసంగె నతఁ డదుష్టమనస్కుఁడై దీయవస్తు వెవ్వఁ డీయకుండు? ౧౩౦

ఆ॥ అంతఁ దక్షిణంబ యాతండు తుష్టియై స్వజనమెల్లఁ బాసి చనఁగనయ్యె,
బంధుజనులె కాక భార్యయుఁ జెంతకు రాకయునికికిని విరాగమూని, ౧౩౧

ఉ॥ "పక్కల నక్కలన్ మొదలు భార్యకె యేవము గూర్చినట్టి యీ
పొక్కులదేహ మేటి"కని పోయి తదంఘ్రిభవార్తజుండు తా
నెక్కెను రత్నశృంగగిరి, యెంతయు సాహసమూని యంతటన్
గ్రక్కున భూమిపై దుమికెఁ గాయము పైఁగల యాసవీడుచున్, ౧౩౨

ఉ॥ అప్పెనుగొండ సత్తకర వక్కజమౌటను వానికిన్ వ్యతిన్
దప్పఁగఁ జేసి కష్టము నడంచెను, శాస్త్రవిహారతత్వరూపమౌ
తప్పున మూకభావమును దాల్పఁగనయ్యె నతండు గాన నం
దెప్పుడు దబ్బతాడఁజన దిష్టతమార్థికి నవ్వుటాలకేన్, ౧౩౩

—* విదురుండు హాటకేశ్వరక్షేత్రంబున దేవాలయములు కట్టించుట *—

కం॥ ఆ క్షేత్రంబునఁ బూర్వము పక్షిధ్వజునిన్ శివుని భానుని విదురుం
డక్షీణభక్తి జనసంరక్షార్థము నిలిపె భూసురద్వారమునన్, ౧౩౪

కం॥ ఏమనుజుం డాసురలను గామించి యజించువాఁడు క్రతువులచేతన్
సామాన్యముగ లభింపని ధామమునకుఁ జని వసించుఁ దద్దయు సుఖియై, ౧౩౫

తే॥ హస్తినాపురిఁ బూర్వము వర్ణియుఁడను తెనను నింటికివచ్చిన మునివరేణ్యుఁ
గాలవుంగని "పుత్రులఁగనని వారి కెట్టిగతిగల్గు" నన నాతఁ డిట్టులనియె, ౧౩౬

వ॥ కన్యావస్థయందె కృతవివాహసంస్కారయగు తనభార్యయందుఁ దన కుదయించినవాఁడును మృతుఁడయినమీఁదనో నపుంసకుఁడగుటవలననో ప్రసవవిరోధివ్యాధ్యుపేతుఁడగుటనో ఘృతాక్తత్వాదినియోగధర్మంబునఁడి గురునియుక్తయగు స్వభార్యయందుఁ గలిగినవాఁడును గ్రయక్రీతుఁడును నూరక పోషింపఁబడినవాఁడును భర్తచేఁ బరిత్యజింపఁబడికాని మృతభర్తృకయైకాని స్వేచ్ఛమై మరలఁ దన్ను వివాహమాడిన దానియందుఁ గన్నవాఁడును బ్రితులగు తలిదండ్రులచే విధ్యుక్తోదకప్రదానాదిపూర్వకంబుగ నొసఁగఁబడినవాఁడును దా బ్రతికియుండఁగనే యన్యబీజమున స్వభార్యయందు జనించినవాఁడును నిజమరణానంతరమున పతివలన నొలసినవాఁడును దాను బెండ్లాడుటకుఁ బూర్వంబ పితృగృహంబున నక్కన్య కుద్భవించినవాఁడును పెండ్లాడునాఁటికే

గర్భవతియైయున్న దానియందుఁ బడసినవాఁడును రావియును గంగరావియును బురుషు
వశుఁ బుత్రులుగాఁ బరిగణింపఁబడియెను; ఈద్వాదశవిధపుత్రులకుం దొరకఁడేని
లేనివానికిఁ బున్నామనరకమందు వాసంబుదప్పదు, స్వర్గతి దుర్లభం,బని యిట్లు వక్కా
ణించి యపుత్రుఁడగుటకై దురపిల్లు విదురు "నశ్వత్థతరుస్థాపనంబునఁ బుత్రసముద్భవం
బగు పూర్ణఫలంబుఁ బొందెదుగావున రత్నశృంగగిరిమూర్ధంబున సర్వవృద్ధిశుభోదయంబగు
హాటకేశ్వరక్షేత్రంబునం దప్పని దప్పక యొనర్పు,మని రోమాదార్యుఁడయుఁ దత్క్షణంబ
తత్స్థానంబునకరిగి వైవాహికవిధిం గృతాశ్వత్థప్రతిష్ఠుండై పుత్రస్థానము నభిషేకించి
తీర్థయాత్రాపరాయణుఁడై తత్క్షేత్రంబెల్లఁ గ్రుమ్మరుచు నందలి విచిత్రంబుల నచ్చెరువం
దుచు మహాత్ములగు రాజర్షుల స్థానంబులఁ జొచ్చి విశ్రమించుచు భీష్మవినిర్మితదేవాలయ
సందర్శనంబున దివ్యప్రాసాదకర్తంబున నుద్యతుండై శివకేశవాదిత్యులఁ బ్రతిష్ఠించి భీష్మా
దులంబోలె బ్రాహ్మణాధీనంబుచేయ వాఁడు ౧౩౭

క॥ నలభీష్మ ప్రముఖులకుంబలెను సదుత్తరమునొసఁగి పనిచి తదార్యుల్
పలికినవిధమున సకలము సలుపుమని, యుండ్రె యిట్టిసాధులు పుడమిన్, ౧౩౮

క॥ ఆయాయుక్తదినంబులఁ జేయుందగు నుత్సవములఁ జేయించుచుఁ ద
ద్దాయాదులుం గ్రమంబుగ సాయపడిరి విదురకృతముజగదుపకృతికిన్, ౧౩౯

ఆ॥ తత్ప్రతిష్ఠితములఁ దద్దయుఁ బూజించి భూజను ల్దివంబు పొందుచుండ
నోర్వలేక యింద్రుఁ డొక్కట నవ్వానిఁ బాంసుపటలినింపి పాడువెట్టె, ౧౪౦

చ॥ "విదురుఁడు కొన్నినాళులకు వెండియువచ్చి విశోధనంబునన్
ద్రిదివపతిప్రయత్నమును ద్రిప్పుచుఁ బూర్వవిధంబునం బ్రజల్
తదభయదామరత్రయము దద్దయుభక్తి భజించుచుండ, న
య్యదో యొక విఘ్నమబ్బుఁ బరమార్థపుఁ గార్యముపట్ల నెప్పుడున్, ౧౪౧

వ॥ మఱియును నవ్విదురుండు ౧౪౨

క॥ కరిపురమునుండి కురుపతి బరువగు కావళ్లమీఁదఁ బనుపఁగ ధనమున్
గిరులకుసరియగు గుడులను ధరలం దీర్పించి మడులు మాన్యము లిడియున్ ౧౪౩

తే॥ బ్రాహ్మణాధీనమొనరింప భక్తి వార లెలమి ననుపాలనంబును సలుపుచుండి,
కొందఱో వాని సేవించి యిష్టములను బడయుచుండిరి బ్రాహ్మణప్రవరులార! ౧౪౪